17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 20 నవంబర్ 2023 | పేజీలు 10

## డీలర్లకు 50 కిలోల బస్తాల బదులు 35నుండి 46 కిలోల బస్తాలు సరఫరా..

- తూకాలు తక్కువగా ఇస్తున్నారంటూ డీలర్ల ఆరోపణలు
- టేర్వేట్ అందివ్వడం లేదంటున్న డీలర్లు
- హమాలీలకు తాగునీరు కూడా కరువే..
- హమాలీలతోనే చీపురు పనులు చేయిస్తున్న అధికారులు




### శింగనమల సివిల్ సప్లై గోడౌన్

# అవినీతికి అడ్డాగా మారుతోందా..?



**అనంతపురం,మేజర్ న్యూస్**

శింగనమల మండల కేంద్రంలోని స్టాక్ పాయింట్ నుండి వస్తున్న బియ్యం బస్తాలు తమకు తూకాలు చాలా తక్కువ వస్తున్నాయని శింగనమల, నార్పల రెండు మండలాల వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు ఎప్పటి నుంచో టేర్వేట్ అందించాలని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ అధికారులు అడుగుతున్న కూడా ఇప్పటివరకు వారు స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీలర్లకు వస్తున్న బియ్యం బస్తాలు 50 కిలోలు వుండాలి కానీ 35 కిలోలు, 42 కిలోలు, 46నుండి 48 కిలోలు మాత్రమే వుంటున్నాయని దీంతో తాము ఎండీయూ ఆపరేటర్లు తూకాలు తక్కువగా వుంటే లబ్ధిదారులకు తూకాలు తక్కువ ఇస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం లేకపోలేదు. డీలర్లకు టేర్వేట్ అందించాలని ఎన్నోసార్లు స్టాక్ పాయింట్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన స్టాక్ పాయింట్ అధికారి కానీ సీయస్డీటీ కానీ రెవెన్యూ అధికారులు కానీ స్పందించడం లేదని డీలర్ల సంఘం నాయకులు,పలువురు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి తమకు టేర్వేట్ అందిస్తే ఎటువంటి ఇబ్బంది లేకుండా

04



### చిన్నారుల చదువు, ఆరోగ్యం,

## వ్యక్తిగత భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** చిన్నారులను చక్కగా చూసుకోవాలని, చిన్నారుల చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఐసీడీఎస్ పీడీ డా.బి.ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ విభాగం వారు ఆదివారం నగరంలోని బాలసదనం, శిశు గృహలో చిన్నారులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో ముచ్చటించడం జరిగింది. దత్తత ప్రక్రియ అమలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇక్కడ జరుగుతున్నటువంటి కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు చదువు, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రత పట్ల తీసుకోవలసిన

02



## అభిమానులతో కలిసి వరల్డ్ కప్ మ్యాచ్ తిలకించిన ప్రభుత్వ విప్ కాపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో ఆదివారం ఇండియా, ఆస్ట్రేలియా వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ ను ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తనయుడు ప్రవీణ్ రెడ్డి, అభిమానులతో కలిసి తిలకించారు. మ్యాచ్ లో ఇండియా ఆటగాళ్లు ఫోర్లు సిక్స్ లు కొడుతుంటే చప్పట్లు ఆనందంగా ఏంజయ్ చేసారు. ఈ సందర్భంగా పట్టణ కళాశాల మైదానంలో ప్రత్యేకంగా భారీ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్రికెట్ అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడికట్ల.. మెడపట్లు..?





వేదికపై తోసుకుంటున్న నాయకులు

దేవుని సన్నిధిలో... రాజకీయాలు

సంబరాలకు పెద్ద ఎత్తున హాజరైన కురుబలు

ఎప్పటిలాగే ఈ సారి కూడా రచ్చ రచ్చే..

ముందే చెప్పిన మేజర్ న్యూస్...



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

అనుకున్నట్టుగానే అందరూ ఊహించినట్టుగానే ఏదైతే జరగకూడదు అనుకున్నామో గుడికట్ల సంబరాలు అదే జరిగింది...కురుబ కులస్తుల గుడికట్ల సంబరాల్లో మెడపట్లు పట్టుకొని మరోసారి కురువ సంఘాన్ని నవ్వులపాలు చేశారు.

ఎన్నికల సమీపిస్తే చాలు రాజకీయ హైడ్రామాల నడుమ కురుబ సంఘం సమావేశాలు సభలు చేసే సంఘం నాయకులకు. ఇది చాలదన్నట్లు మరో కొత్త కోణం తో రాజకీయ పార్టీలను ఆకట్టుకునేందుకు తమ స్వార్థాలకు ఉపయోగించుకునేందుకు ఏకంగా దేవుడిని అడ్డంపెట్టి సంబరాలు చేస్తుండడం చూస్తే అందులో సందేహాలు ఎన్నో నేటితో మన కురుబ కులస్తులకు మరోసారి స్పష్టం అయింది. ఈ విషయం మేజర్ న్యూస్ ముందే చెప్పింది. ఎందుకంటే గత రెండు రోజుల కిందట గుడికట్ల సంబరాల సభలో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు ఉండవంటూ స్పష్టం చేశారు. రాజకీయ ప్రసంగాలు లేకుంటే మేము ఎలా హైలైట్ అయ్యేదని భావన రాజకీయ నాయకుల మనసులో మెదిగిలినట్టు ఉంది. అయితేనే ఏదో ఒక రకంగా మనం హైలెట్ కావాలి ఎవరికి వారే అనుకున్నారో ఏమో... అనుకున్నట్టుగానే ఉదయం నుంచి కోలాహలంగా దేవుళ్ళ ఊరేగింపులు జరుగుతున్నాయి. అందరూ సంతోషాలతో డోలు ,డప్పుల శబ్దాల మధ్య ఉత్సాహంగా చిందులేస్తూ గడుపుతున్నారు. చివరకు సభ స్థలి వద్దకు రాగానే మన నాయకులు మైకులు పుచ్చుకొని ఎవరికి

మిగతా 02 ▸▸

## చిన్నారుల చదువు, ఆరోగ్యం,

# వ్యక్తిగత భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

జాగ్రత్తలను తెలియజేశారు. ఈ అంశాలలో ఎటువంటి అవసరం ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచించారు. ఐసీడీఎస్ పీడీ బాలసదనానికి చెందిన ముగ్గురు చిన్నారులకు సంబంధించి ఆధార్ నమోదు అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.... కలెక్టర్ స్పందించి సంబంధిత పిల్లల వివరాలను కలెక్టర్ ఆఫీసుకు పంపించాలని ఆదేశించారు. చివరగా బాలసదనం ఆవరణలో మొక్కలను నాటి పాటల పోటీలల్లో గెలుపొందినటువంటి చిన్నారులకు బహుమతులను, మిఠాయిలను జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీసీపీఓ వెంకటేశ్వరి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, ఎల్ సీపీఓ సంధ్యరాణి, శిశు గృహ మేనేజర్ దీప్తి, లక్ష్మీదేవి, బాలసదనం సూపరిండెంట్ నేతాజీ, డీహెచ్ఎల్ కోఆర్డినేటర్ కృష్ణమాచారి, నాగలక్ష్మి, సంధ్య, బోయ రాజేష్, కుమార్ వెంకట్ కుమార్ వసంతలక్ష్మి, ఆనంద్ సురేష్, సుహాసిని, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఇందిరా గాంధీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ అణగారిన, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సోనియా శీన, ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఫొసా రాము, పార్టీ మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు, బీసీ రాష్ట్ర కార్యదర్శి రేగాటి చెన్నప్ప కొనియాడారు. పట్టణంలోని స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 106 వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలను సుమరించుకున్నారు. భారతదేశ లౌకిక ప్రజాస్వామ్య సర్వసత్తాక సార్వభౌమ అధికార పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి ప్రపంచ దేశాలు కొనియాడే విధంగా దేశాన్ని పాలించిన ధీరోదాత్త, మహిళా శక్తి స్వర్గీయ ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మతోన్మాద, మత చాందసవాదుల దురాగతానికి ఇందిర దుర్మరణం పాలవడం దేశ సమగ్రతకు తీరని లోటు అని ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రావతి ఓబులేసు తెలిపారు. సాక్షాత్తు అప్పటి విపక్ష అగ్రనేత వాజ్పేయి ఇందిర ను దుర్గామాతగా అభివర్ణించడం ఆమె ఘనతకు నిదర్శనమని నాయకులు కీర్తించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, రాఘవేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏలాంటి ఆదరణకు నోచుకోని నిరాశ్రయులు, అభాగ్యులకు నవాబ్ స్వచ్ఛంద సేవా సంస్థ అండగా ఉంటూ తన వంతు సేవలందిస్తుందని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జి. వన్నూరు సాబ్ అన్నారు. స్థానిక విఠల్ రుక్మిణి అనాథ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు నవాబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జి. వన్నూరు సాబ్ మాట్లాడుతూ రానున్న శీతాకాలంలో వృద్ధులకు చలి నుంచి ఉపశమనం పొందేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలను చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ సభ్యులు కొత్త రవి, తలారి మల్లి, ఏ. నబి రసూల్, నూర్జహాన్, వన్నూరమ్మ, కోమల, సల్మా భాను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఆరవ రోజు నవంబర్ 19 తేదీన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా శాఖ గ్రంథాలయం గుంతకల్లు నందు ఘనంగా నిర్వహించడమైనది. ఆదివారం గ్రంధాలయములో జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గుంతకల్లు సహ గ్రంథాలయాధికారిని ఎమ్ హేమలత సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎస్కేపి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాలాబాయి, నాగమణి ఎం పి హెచ్ డబ్ల్యు లెక్చరర్, కానిస్టేబుల్ మీనా మరియు గ్రంథాలయ అధికారి పి కమ్మన్న, సి రాము రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు ఎస్కేపి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు అందరూ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీల యొక్క పాత్ర మరియు దిశా చట్టం వల్ల కలిగే ప్రయోజనాలు ఆ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, విద్యార్థినిలు క్రమశిక్షణతో గ్రంథాలయానికి వచ్చి మంచి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొని క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాలని తద్వారా వాళ్ళ జీవితాన్ని పూలబాటగా మార్చుకోవాలని కోరారు.

## కొంటెమ్మ దేవాలయం

# ప్రారంభోత్సవం

### సొంత నిధులతో దేవాలయం నుంచి ప్రారంభించిన ముంటి మడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె మజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని స్థానిక ఎస్ సి కాలనీలో కుంటెమ్మ తల్లి దేవాలయమును ముంటిమడుగు కేశవరెడ్డి 20 లక్షల రూపాయలతో తమ సొంత నిధులతో గుడి నిర్మించి ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ... ప్రజల ఆనందంగా ఉండాలని కోరుచున్నాను..నా మీద ఇంత ఆదరణ చూపిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు భవిష్యత్తులో మండలంలోని పేద కుటుంబం అనేది లేకుండా చేస్తానని హామీ ఇస్తున్నాను మా నాన్న ఆశీస్సులతో మండలంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజల కోరుకున్న మేరకు కొన్ని గ్రామాల్లో కంప్లీట్ అయ్యాయి ప్రతి సంవత్సరము ఒక దేవాలయం నిర్మించుకుంటూ వస్తున్నాను ప్రజలు మా కుటుంబానికి ఇస్తున్న ఆదరణ జీవితంలో మర్చిపోలేనిది జీవితంలో మీరు నా మీద చూపిస్తున్న ఆదరణ ఎప్పటికీ మరువను మీరందరూ బాగుండాలని కోరుకుంటున్నాను అన్నారు. గ్రామంలోనే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, గేట్ కృష్ణ రెడ్డి, మండల కన్వీనర్ పాండు, కోటంక జయరాముడు, గుర్రం ఆదినారాయణ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ పాలనలో గుంతల రహదారులు... నరకానికి మార్గాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నాలుగున్నర ఏళ్ల జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల దుస్థితి అధ్వానంగా మారిందని, గుంతల రహదారులు, నరకానికి మార్గాలుగా మారాయణి తెదేపా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై తెదేపా జనసేన ఉమ్మడి పోరులో భాగంగా రాష్ట్రంలో రహదారుల దుస్థితిపై గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది పేరుతో ఉరవకొండ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వెనుక పాత బళ్ళారి రోడ్డు, ఉరవకొండ నుంచి రాయంపల్లికి వెళ్లే కంకర తేలి అద్వానంగా మారిన ప్రధాన రహదారిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోడ్డు పై ఉన్న గుంతలపై మట్టి వేసి చదును చేసి నిరసన వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైకాపాలనలో రాష్ట్రంలోని రహదారులు ఎక్కడ చూసినా నరకానికి మార్గాలుగా దర్శనమిస్తున్నట్లు విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు గడిచినా కొత్త రహదారుల నిర్మాణ పనులు చేపట్టలేదని, కనీసం గుంతలతో అధ్వానంగా మారిన రోడ్ల కు మరమ్మత్తులు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టోర్ రామకృష్ణ, జల్లిపల్లి శీన, మాజీ ఎంపిటిసి బెస్త నాగన్న, శంకర్ సుదర్శన్, మాజీ ఎంపిటిసి సుంకన్న, పల్లా హరినాథ్, తాజుద్దీన్, ప్రతాప్, ఈడిగ వేణు, విశ్వనాథ్, ప్యారం భరత్, మణీ చౌదరి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, జనసైనికులు పాల్గొన్నారు.

# గుడికట్ల... మెడపట్ల..?

మొదటి పేజీ తరువాయి

వారూ ఉపన్యాసాలు వినిపిస్తున్నారు. అంతా సవ్యంగా జరుగుతుందన్న సమయంలో యధావిధిగా అందరూ ఊహించినట్టుగానే ఇద్దరు రాజకీయ నాయకుల మధ్య మాట మాట పెరిగి గుడికట్లలో మెడపట్లు పట్టుకునే వరకు వచ్చారు. వివాదాలకు కారకుడైన ఆ ఇద్దరు ఎవరికి వారు తగ్గేదే లేదంటూ ఉంటారు. అందులో ఒకరు అందరూ ముద్దుగా పిలుచుకునే మొదటి కృష్ణుడు పార్థ, ఎప్పుడూ ఏదో వ్యాఖలతో వార్తల్లో ఉండే ఎంపీ గోరంట్ల మాధవ్ ఉంటారు. ప్రసంగం మధ్యలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ కొంతమంది నాయకులు వల్ల కురుబల్లు ఐక్యత కొరవడిందన్న వ్యాఖ్యలతో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఒకరినక్రుతోసుకుంటూ తీవ్ర తోపులాట జరిగింది వెంటనే అప్రమ త్తమైన పోలీసులు ఉత్సవాల నిర్వాహకులు పరిస్థితి అదుపు చేశారు ఈ గొడవ తర్వాత మంత్రి ఉషశ్రీ చరణ్ ఎంపీ గోరంట్ల మాధవ్ సభ నుంచి వెళ్లిపోయారు. కురుబల ఐక్యత కోసం ఏర్పాటుచేసిన ఈ వేదిక ఇలా గొడవలు జరగడంతో పలువురు సంఘ నాయకులు రచ్చ లేనిదే కురువ సంఘం సమావేశం జరగదని అందరూ అన్నట్టుగానే నిజమైందని పలువురు బాహాటంగా విమర్శించారు.



## కార్యకర్తలను పరామర్శించిన పైలా నరసింహయ్య, పామిడి వీర



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం జి కొట్టాల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాగార్జున మరియు నాగారాజు కూతురు అనారోగ్యంతో ఉన్నందున మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఈవిషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ ఏడీసీసీ వీరాంజనేయులు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీరెవరు అధైర్యపడకండి, త్వరలోనే మీరు కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని దేవుని కోరుకుంటున్నానన్నారు. ఏదేమైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అండగా ఉంటారని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ యాదవ్ పాల్గొన్నారు.

## నేడే శిర్పి సచివాలయంలో “వై ఏపి నీడ్స్ జగన్” కార్యక్రమం పాల్గొనున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శిర్పి గ్రామంలో సోమవారం “వై ఏపీ నీడ్స్ జగన్” కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొంటున్నారు. కావున మండలంలోని ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమతత్రిలోక్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ పాటిల్ శ్రీనివాస్, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు అన్ని గ్రామాలలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మరియు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని మండల కన్వీనర్ మచ్చన్న తెలిపారు.



# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఆదివారం జరిగిన నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా ఝాన్సీరాణి లక్ష్మీబాయి జయంతి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులు స్వతంత్ర సమరయోధుల జయంతిని మరిచి కేవలం వాళ్ల పార్టీల నాయకులు, జయంతి, వేడుకలు జరుపుకుంటున్నారు వారితోపాటు మనకు స్వతంత్రం తెచ్చిన వారి జయంతులు కూడా జరుపుకోవాలని ఉద్దేశంతోనే గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె దేశప్రజల కోసం స్వతంత్ర వేడుకల్లో ప్రాణాలకు తెగించి పనిచేశారు మన కోసం మన పిల్లల భవిష్యత్తు ముందుగానే ఆలోచన చేసి వారు సుఖ జీవితాలు వదిలేసి మనకోసం పనిచేశారు ఇలాంటి జయంతులు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ దండోరా కుమార్ నాగరాజు విష్ణు మంజు విద్యార్థులు పాల్గొన్నారు.



### తెలుగుదేశం, జనసేన ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ దారేది కార్యక్రమం పాల్గొన్న టీడీపీ నాయకులు, జనసేన నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పయ్యావుల కేశవ్ మరియు జనసేన జిల్లా నాయకులు గౌతమ్ సూచనలతో బెలుగుప్ప మండలం లోని "ఆవులెన్న – బెలుగుప్ప" రోడ్డుపై ఉన్న గుంతలు చూపుతూ నిరసన తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ గత మా ప్రభుత్వంలో తారు రోడ్డులను మంజూరు చేయడం జరిగిందని ఆ జీవో కూడా ఇప్పటికీ మా దగ్గర ఉందని ఎన్నికలు కోడ్ రావడంతో రోడ్లను వేయలేకపోయామని, వైఎస్ఆర్సిపి పార్టీ వచ్చి మూడు సంవత్సరాలు అయిన తర్వాత తారు రోడ్లు వేసి మేము రోడ్లు తెచ్చి వేసామని గొప్పలు చెప్పుకుంటున్నారని అది ఎంతవరకు సమంజసం అని అంతేకాక గుండ్లపల్లి వేదవతి బ్రిడ్జి నీటి ప్రభవం వల్ల కొట్టుకోకపోతే ఇంతవరకు అతిగతీ లేదని ఇప్పటికే ప్రజలకు అన్ని తెలుసని ఇంకా నాలుగు ఐదు నెలల్లో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సమస్యలన్నీ తీరుస్తామని రోడ్ల నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, అవులన్న సర్పంచ్ రామ్మోహన్, ఎర్రి స్వామి, సుబ్బన్న, ప్రవీణ్ నాయక్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుధీర్, నాయకులు నాని, శేఖర్, రవినాయక్, మోహన్, ప్రణవసాయి ఇరుపార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

### బండి భీమిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిసెలపల్లి గ్రామంలో బండి భీమ్ రెడ్డి మాతృమూర్తి బండి నీలమ్మ మరణ వార్త తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి బండి నీలమ్మ మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, బోయ వన్నూరు స్వామి దేవరాజు, వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ కాపు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంజిరెడ్డి నూతన గృహప్రవేశానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన గృహప్రవేశంలో సత్యనారాయణ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని అంజిరెడ్డి కుటుంబానికి శుభం జరగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఈ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో సర్పంచులు, జడ్పిటిసిలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దంపతులు గ్రంధి నాగ వెంకటేష్, పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని కసాపురం నందు గల శ్రీ వాసవి కళ్యాణ మండపంలో బుసెట్టి గిరిధరు మరియు పుష్పలత (మమ్మీ డాడీ గార్మెంట్స్) ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహానికి డాక్టర్ దంపతులు డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్, మరియు అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## టిడిపి ఓట్ల తొలగింపులో వైసిపి పాత్ర

**వైసీపీ ప్రభుత్వం ఓడిపోతామన్న భయంతో టిడిపి ఓటర్లను తొలగింపు : మాజీ మంత్రి కాల్వ శ్రీనివాస్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో ఆధారణ తక్కువ కావడంతో ఓటమి భయంతో టిడిపి ఓట్లను తొలగించాలని మాజీమంత్రి, పోలీట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తప్పుడు హామీలతో దొంగ ఓట్లతో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లి ఎన్నికల్లో లబ్ది పొందాలని వైసిపి కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన రాయదుర్గ నివాసంలో విలేకర్లతో మాట్లడారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, సానుభూతి పరుల ఓట్లను తొలగించే కుట్రకు వైసిపి తెరలేపింద న్నారు. అందులో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో 2,58,826 ఓటర్లు ఉండగా, వైసిపి నాయకులు 32,279 ఓట్లను తొలగించాలని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారన్నారు. సదరు ఫిర్యాదులో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు మండల అధ్యక్షుడుగా పనిచేసిన కాదలూరు మోహన్ రెడ్డి పేరు ఉండటం గమనార్హమన్నారు. పోలింగ్ బూత్ నెంబర్ 33 సీరియల్ నెంబర్ 701లో ఉన్న మోహన్ రెడ్డితో పాటు వారి సమీప బంధువులు ఎనిమిది మంది పేర్లను తొలగించాలని వైసిపి కుట్రలు చేస్తోందన్నా రు. అలాగే బొమ్మనహాల్ మండలం, ఎల్.బి. నగర్, బొమ్మనహాల్ గ్రామాల్లో టిడిపి నాయకుల ఓట్లను తెలంగాణలో ఉన్నాయని వైసిపి తప్పుడు ఫిర్యాదు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతి బూత్ లో భౌతికంగా చేసిన తనిఖీలో 8094 మంది చనిపోయిన ఓటర్లు ఉంటే వాటిని ఎందుకు తొలగించలేదని కాలవ ప్రశ్నించారు. వాటితో పాటు డబుల్ ఎంట్రీ 730, నకిలీ ఓట్లు 110, వలస వెళ్లిన వారు 3124 మందిని టిడిపి గుర్తించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. అధికారపార్టీ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా ఓట్లను తొలగిస్తే, ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి బలంగా, ఏక పక్షంగా ఉన్న గ్రామాల్లో ఓట్లను తొలగించేం దుకు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పెద్ద ఎత్తున కుట్రలకు పాల్పడుతున్నాడన్నారు. ఇటీవల బొమ్మనహాల్, ఎల్. బి.నగర్ గ్రామాల్లో టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగించాలని కలెక్టరు కు ఫిర్యాదు చేసిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. అర్హత ఉన్న వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాయదుర్గం ఓట్లపై వైసిపి చేస్తున్న కుట్రలను ప్రజాస్వామ్య వాదులంతా అర్థం చేసుకోవాల న్నారు. ఎమ్మెల్యే "కాపు" కుట్రలను తిప్పి కొట్టడానికి మేధావులు, ప్రజలు అంతా ఐకమత్యంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. వైసిపి తప్పుడు ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర మాజీ చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గాజుల వెంకటేశులు, కడ్డిపుడి మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణంలో దుర్గంధం

**సుల్భా కాంప్లెక్స్ నుండి వచ్చిన మరుగుదొడ్డి నీరు బహిరంగంగా పారుతున్నా... పట్టించుకోని ఆలయాధికారులు**





**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని సుప్ర ప్రసిద్ధి చెందిన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం గుడి ముందర భాగంలో దుర్గంధంతో నిండిపోయింది. సుల్భా కాంప్లెక్స్ నుండి వచ్చిన మరుదుదొడ్డి నీళ్లు రోడ్డుపై పారుతుండడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతుందని కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తాదులు వాపోతున్నారు. అందులో భాగంగా మాల వేసుకుని స్వాములు నిత్యం ఉదయం, సాయంకాలం గుడికి వెళు తుంటారని, సుల్భాకాంప్లెక్స్ నుండి వచ్చిన మరుగుదొడ్డి నీళ్లను తొక్కుకుంటూ దర్శనార్థం వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, మరుగుదొడ్డి నీళ్లు బహిరంగంగా పారుతుంటే గుడి ఆలయ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారు. గుడికి వెళ్లాలంటే మరుగుదొడ్డి నీళ్లు తొక్కుతూ దేవుని దర్శనానికి వెళ్లడం జరుగుతుందని, ఇప్పటికైనా సుల్భా కాంప్లెక్స్ నుంచి వస్తున్న మరుగుదొడ్డి నీరును కాలువలకు తరలి వెళ్లే విధంగా చూడాలని గ్రామ ప్రజలు, భక్తాదులు, మాలధరించిన స్వాములు కోరుతున్నారు. శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవోని వివరణ కోరగా శాశ్వత పరిష్కారం చేస్తామని తెలియపరిచారు.

### పెన్నహోబిలం క్షేత్రంలో ధర్మ ప్రచార వారోత్సవాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ధర్మ ప్రచార వారోత్సవాలు వేడుకగా నిర్వహిం చారు. ఆదివారం ఆలయ అధికారి కె. విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ధర్మ ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు పర్యవేక్షణ లో అర్చకులు మయూరం బాలాజీ చార్యుల వేడుకలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపారు. ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అవతారం, ఆవిర్భావ అంతరార్థం, ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రముఖులు బలరాం భక్తులకు ఉపదేశించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నాగేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు ఐక్యవేదిక జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సమాచార హక్కు ఐక్య వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే సమావేశంలో భాగంగా ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి రాయల కొండయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాల్యా నాయక్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు సామ్రాట్ కేబి మధు ముఖ్య అతిథిగా పాల్గొని దశ, దిశ నిర్దేశించారు. సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అందుకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటిలు పూర్తి చేసి సభ్యత్వం పూర్తి ఐన వెంటనే 30మంది సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించాలని శిక్షణ పొందిన ఆర్.టీ.ఐ కార్యకర్తలు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసే విదంగా జవాబు దారి తనం సమయపాలన తో చట్టానికి లోబడి పనిచేయని వారిని గుర్తించి ఉన్నత స్థాయి అధికారులకు తెలిపి ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండేవిదంగా ఉండటానికి ఎస్ఎచ్ఐవి కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేయాలని తెలిపారు. బాధ్యత కలిగిన రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ తీసుకోనే ఏ కార్యక్రమం అయినా చట్టపాలనకోసం సమసమాజ స్థాపన కోసం ప్రతి గ్రామంలో కూడా వారి వారి హక్కుల కోసం శ్రమిస్తున్న వారిని గుర్తించి వారికీ ఆర్టిఐ చట్టాల గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వారి సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి అధికారులచే పరిస్కారం చేసేంతవరకు ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వాజర్ బాలన్న, రాష్ట్ర కోశాధికారి రాజా మల్లిఖార్జున, శ్రీనివాస్ గౌడ్ జిల్లా సెక్రటరీ, ఎస్ఎన్ ఆంజనేయులు జిల్లా జాయింట్ సెక్రటరీ, పోతులయ్య జిల్లా కోశాధికారి, నరసింహులు, మరియు జిల్లా సమాచార హక్కు ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డికి రుణపడి ఉంటా

### ఉరవకొండ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలిగొండ నరసింహులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా అవకాశం కల్పించి, ఎన్నిక కావడానికి అన్ని విధాల సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి కి రుణపడి ఉంటానని బూదగవి ఎంపీటీసీ సభ్యులు వెలిగొండ నరసింహులు అన్నారు. ఆదివారం ఎంపీపీ వెలిగొండ నరసింహులు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డిని అనంతపురంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఎంపీపీ పదవిని అందించేందుకు తన వంతు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వెలిగొండ నరసింహులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేని శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నందుకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతానని ఎంపీపీ వెలిగొండ నరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

### ప్రజల కోసం ఏ పనైనా చేసి చూపిస్తా

## నా కార్యకర్తలే నాకు బలం

### - ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గం లో ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వారికి అండదండ ఉంటూ పని చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు, అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో జగనన్న కాలనీ సమీపంలో ఆదివారం విద్యుత్ సబ్స్టేషన్కు, ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి చేతులు మీదుగా భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ చాలామంది ప్రజలు విద్యుత్ అంతరాయం కలుగుతుందిలోడు అధికంగ,ఉన్నందున ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పామిడి మండల కరెంట్ అధికారి మధుసూదన్ తో మాట్లాడారు, కరెంటు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులతో మాట్లాడి గుంతకల్లు నియోజకవర్గం లో గతంలో 30 సంవత్సరాల నుంచి ఎవరూ ఊహించని ఏడు సబ్ స్టేషన్లు ఇచ్చిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది ఇంత అభివృద్ధి జరుగుతున్న ప్రతిపక్ష నాయకులు ,అధికార పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ మా ప్రభుత్వంలోనే శాంక్షన్ చేయించామని ఇప్పటికి కూడా ప్రగఢబాలు,పలుకుతుండడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం ,ఎందుకంటే మీ ప్రభుత్వంలో శాంక్షన్ చేయించిన మీ నాయకులు కమిషన్లు కక్కుర్తి పడి ప్రజల నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేశారు కనుక మీకు రాష్ట్రంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు ,నియోజకవర్గంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశామంటే ప్రజలకే తెలుసు ఇప్పుడు కొత్త బిచ్చగాళ్ళలా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి, మాయలు మరాఠీల, ముందుకొస్తూ ప్రజలకు ప్రభుత్వానికి దూరం చేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు, రాష్ట్ర ప్రజలు ఏ ప్రభుత్వంలో, అభివృద్ధి జరిగిందో అందరికీ తెలుసు, పట్టాల పంపిణీ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని దృఢ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి పథకాల ప్రవేశపెడితే ఈ లేనిపోని ప్రతిపక్ష నాయకుడు ఏ మాత్రం సిగ్గు శరం లేకుండా జగనన్న కాలనీలు ఎప్పటికీ పూర్తి కాలెవన్నారు, ఇప్పుడు ఒకసారి మీరు రాష్ట్రంలో ఏ మండలం వెళ్ళిన జగనన్న కాలనీలో వెళితే అభివృద్ధి జరిగిందో లేదో మీకే తెలుస్తుంది అన్నారు ఏది ఏమైనా ప్రజలకు తెలుగుదేశం పార్టీలో కమిషన్లకే కకుర్తి,పాడి,కాలయాపన చేశారు ,వైయస్సార్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత,కోట్లు పనులు ప్రారంభించిన ఎక్కడా కాని ఒక్క రూపాయి కమిషన్ తీసుకోకుండా ప్రజల కోసం పనిచేశామని చెబుతున్న మీరు ఏ పనైనా కమిషన్లు తీసుకోకుండా పదివేల రూపాయలు పని కూడా చేయకుండా ప్రజల మోసం చేశారు 2024 లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆయుధం కోసం ఎదురుచూస్తున్నారు త్వరలో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సి,బి జానకిరామ్ రెడ్డి, ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, జెడ్పిటిసి శోభారాణి, కన్వీనర్ జో జోడే కుమార్, దిలీప్ రెడ్డి, భోగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గుప్తా, సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నరసింహ, మరియు సూనిల్ రెడ్డి, రజాక్, సాలేహ, మహేశ్వర్ రెడ్డి, బొయరామచంద్ర, నాగేష్, యాదవ్, వెంకట్రామిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, చూకల, సూరి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులకు పోలీసు నోటీసులు

### ప్రజల సమస్యలపై పోరాడితే అక్రమ కేసులా : మాజీ మంత్రి కాలువ

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం చేపట్టిన ఆందోళనలపై నమోదైన కేసుల్లో ఆపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులుకు ఆదివారం పోలీసులు నోటీసులు అందజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానికంగా చేసిన ఆందోళనలపై ఏకంగా ఆరు కేసులు నమోదయ్యాయి. అంతకుముందు రాయదుర్గం ప్రభుత్వాసుపత్రి ఎదురుగా జరిగిన నిరసన సమయంలో మరో కేసు పెట్టారు. వీటన్నింటిలోనూ కాలవ శ్రీనివాసులును మొదట ముద్దాయిగా చేర్చారు. మొత్తం ఏడు కేసులకు సంబంధించి రాయదుర్గం పోలీసులు పట్టణంలోని కాలవ నివాసంలో ఆయనకు నోటీసులు ఇచ్చారు. సదరు కేసుల్లో విచారణకు ఎప్పుడు పిలిచినా హాజరు కావాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు ఉంటాయని పోలీసులు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తనను కావాలనే కేసుల పేరుతో వేధిస్తోందని కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా పాలకులు హరిస్తున్నారన్నారు. తానెప్పుడూ చట్టవ్యతిరేకంగా వ్యవహరించకపోయినా నాపై వరుస కేసులతో ప్రభుత్వం తనను మానసికంగా వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు.

తనతో పాటు నియోజకవర్గంలోని పార్టీ ముఖ్యనాయకులపై అనేక కేసులు పెట్టారన్నారు. ఈ కేసుల బూచి చూపి తమను వచ్చే ఎన్నికల సమయంలో ఇబ్బంది పెట్టడానికే చీటికీ,మాటికి, కేసుల్లో నన్ను అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్లలో పదిహేనుకు పైగా కేసులు తనపై నమోదు చేశారన్నారు. తనను ఒక చట్టవ్యతిరేక శక్తిగా చూపాలని జగన్ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఒత్తిడి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతోనే తనపై ఇష్టానుసారంగా కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల తరఫున పోరాడితే అక్రమ కేసులు ఎన్ని కేసులు నమోదు చేసినా ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తేలేదని కాలవ స్పష్టం చేశారు.

### శింగనమల సివిల్ సప్లై గోడౌన్

## అవినీతికి అడ్డాగా మారుతోందా..?

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం అందించే అవకాశం ఉంటుందని వారు తెలియ చేస్తున్నారు. సాధారణంగా శింగనమల స్టాక్ పాయింట్ నుంచి ప్రతి నెల కూడా 5వేల క్వింటాల బియ్యం నార్పల, శింగనమల రెండు మండలాలలోని రేషన్ షాపు డీలర్లకు సరఫరా అవుతున్నాయి. డీలర్లు చేస్తున్న ఆరోపణల ప్రకారం వారికి అందిస్తున్న తూకాలలో ఒక్కో క్వింటా పై దాదాపు 2కిలోల నుండి 6 కిలోల వరకు తూకాలు తక్కువగా వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కల ప్రకారం 5వేల క్వింటాళకు గాను దాదాపు 50 నుండి 100 క్వింటాళ వరకు బియ్యం మిగులుతున్నట్లు తెలుస్తోంది. ఈ రేషన్ బియ్యం జిల్లా స్టాక్ ఫాయింట్ లో మిగిలిపోతున్నాయా లేక శింగనమల స్టాక్ ఫాయింట్ లో మిగిలిపోతున్నాయా అవి తిరిగి ప్రభుత్వంనకు చేరుతున్నాయా లేక బ్లాక్ మార్కెట్ కు తరలి వెలుతున్నాయా అనే దానిపై సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా వుంది. విశ్వసనీయత సమాచారం మేరకు 50 క్వింటాళ్లచ 100 క్వింటాళ్ల బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. లోడు బండి అటు నుండి అటే తరలిపోతున్నాయా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతంలో కూడా ఎన్నో మార్లు శింగనమల స్టాక్ పాయింట్ అవినీతికి అడ్డగా మారిన దాఖాలాలు లేకపోలేదు. అన్ని విషయాలు తెలిసిన అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం వుంది. ఇక్కడ పనిచేస్తున్న స్టాకిస్ట్ మరో స్టాక్ ఫాయింట్ కు కూడా ఇంఛార్జ్‌గా కొనసాగుతున్నారు. శింగనమల స్టాక్ ఫాయింట్ కు ఆ అధికారి ఎప్పుడో ఓ చుట్టపు చూపువలె వచ్చి పోతుంటారని ఆరోపణలున్నాయి.

### హమాలీలకు తీవ్ర అన్యాయమే..

శింగనమల స్టాక్ పాయింట్ లో హమాలీలుగా పని చేస్తున్న హమాలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని హమాలీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు దసరా బోనస్ ఇప్పటివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల నుండి తాము చేసిన పనికి కూలి కూడా రాలేదని తెలుపుతున్నారు. చీపురు పనులు కూడా తమతోనే పని చేయిస్తున్నారని అంటున్నారు. ఇవన్ని పక్కన పెడితే కనీసం తాగడానికి మంచినీరు కూడా అందివ్వడం లేదంటున్నారు. జిల్లా సంబంధిత అధికారుల తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేస్తున్నారు. తాగడానికి నీళ్లు కూడా తామే తెచ్చుకొని తాగుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నీళ్ల బిల్లు, చీపురు బిల్లు కూడా బిల్లులు పెట్టుకుని అధికారులు బిల్లులు వసూలు చేసుకుంటున్నారని అన్నారు. ఇక్కడ చీపురు కూడా లేని పరిస్థితి ఏర్పడిందని ఇక్కడ హమాలీలనే చీపురులాగా పని చేయించుకుంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## ఝాన్సీలక్ష్మి బాయి పోరాటస్ఫూర్తి మహిళాలోకానికి ఆదర్శం

**– జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధురాలు, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి పోరాట స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శమని జనసేన రీజినల్ ఉమెన్ కో- ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. ఝాన్సీలక్ష్మిబాయి 195వ జయంతిని నగరంలోని జనసేన మహిళా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. తొలుత ఝాన్సీరాణి చిత్రపటానికి పెండ్యాల శ్రీలత, మహిళలు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో వృత్తి విద్యలలో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు ఆమె అందచేశారు. ఈ సందర్భంగా పెండాల్య శ్రీలత మాట్లాడుతూ దేశ ప్రజలపై తెల్లదొరల దమనకాండకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం సాగించి ఆత్మార్పణం చేసిన దిశాలి ఝాన్సీ రాణి అని కొనియాడారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ మహిళా విభాగానికి ఆమె పేరు మీదనే వీర మహిళ విభాగమని నామకరణం చేశారని గుర్తు చేశారు. వృత్తి విద్యలో ఉచిత శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొంది కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. ఝాన్సీ రాణి స్ఫూర్తితో మహిళలు మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర కార్యదర్శి జక్కిరెడ్డి పద్మావతి, శిక్షకురాలు గురులక్ష్మి వీర మహిళలు శైలజ,శశిరేఖ, యమున,జయంతి,వెంకటలక్ష్మి, గాయత్రి తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానానికి విరాళం



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివాలయం వెనుక వైపున ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు గత 6 సంవత్సరాలగా, దాతల సహకారంతో, అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యం లో భక్తులకు అన్నదా న కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ఈ అన్నదాన కార్య క్రమానికి యం . పరంజ్యోతి, యం. కృష్ణయ్య (బ్యాంక్ స్వామి) శాశ్విత అన్న దాతగా ఉన్నారు. ఆది వారం అయ్యప్ప స్వామి సేవా సమితికి 1,01,118లు అంద జేశారు. ఈ సందర్భం గా కృష్ణయ్య మాట్లాడు తూ వందలాది మంది, మాల ధరించిన స్వా ములకు అన్నదానం చేసే అవకాశం తనకు వచ్చినందుకు తాను అదృష్ట వంతున్ని అని తెలియచేశారు. పనుల నిమిత్తం కదిరి చుట్టూ వున్న పది మండలాల నుంచి అయ్యప్పలు కదిరికి వచ్చి, మధ్యాహ్నం అయ్యప్ప స్వామి గుడికి వచ్చి భోంచేసి వెళ్తున్నారు. అంతేకాక ఇతర జిల్లాల నుండి కదిరి మీదుగా శబరి మల వెళ్లే స్వాములు కూడా కదిరి అయ్యప్ప స్వామి గుడి నందు, భిక్ష చేసి వెళ్తున్నారు. రోజుకు 600 నుండి 800 మంది వరకు స్వాములు ఇక్కడ భిక్ష చేస్తున్నారు.ఇంత మంది స్వాములకు అన్నదానం చేసే అందుకు ముందుకు వచ్చిన శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితికి నా అబినందనలు తెలిపారు. దాతలు మరింత సహ కరించి ఈ పవిత్రమైన, మహో త్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి సహకరించి, ఆ అయ్యప్ప స్వామి కృప కు పాత్రులు కావాలని కోరుకుంటు న్నాను కోరారు.

## క్రికెట్ క్రీడాభిమానులకు సామూహిక వీక్షణ ప్రదర్శన

మడకశిర మేజర్ న్యూస్ : ప్రపంచ క్రికెట్ క్రీడా మ్యాచ్ లో ఇప్పటి వరకు ఆవలీలగా భారత క్రీడాకారులు విజయాన్ని స్వంతం చేసుకోని ఆదివారం ఆస్ట్రేలియాతో తలపడింది. ఈనేపత్యంలోనే క్రీడాభిమానుల సామూహికంగా క్రీకెట్ లైవ్ ప్రోగ్రాం ను వీక్షించేలా నగరపంచాయితీ చేర్మెన్ లక్ష్మీనరసమ్మ తనయుడు , సోషియల్ మీడియా తాలుకా కో ఆర్డినేటర్ జయరాజ్ పట్టణంలోని డాక్టరు రాజశేఖర్ రెడ్డి కూడలిలో బహరంగ ప్రదర్శన చేపట్టారు. దీంతో మధ్యాహ్నం రెండు గంటల నుండి అమరాపురం బస్టాండు క్రికెట్ క్రీడా అభిమానులతో సందడి నెలకొంది. బహిరంగ ప్రదేశం లో క్రీకెట్ సామూహిక వీక్షణా పరిశీలన ప్రాంతంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్ ఐ సాకే లోకేష్ పర్యవేక్షణలో మఫ్టీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## జగన్ ప్రభుత్వం కలెక్షన్ ఫుల్.. అభివృద్ధి నిల్..

**– టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి**



**అమరాపురం మేజర్ న్యూస్ :** గడిచిన నాలుగున్నర సంవత్సరం లు దాటినా రోడ్ల పై బడ్డ గుంతలను పూడ్చలేని దుర్భర పరిస్థితుల్లో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండమల తిప్పేస్వామి ఎద్దవా చేశారు. ఆదివారం ఇరు టిడిపి , జనసేన పార్టీల అధిష్టానంల ఆదేశంతో పట్టణంలో మడకశిర -మదుగిరి ప్రధాన రహదారి లో గుంతలు పడి వాహనదారులకు ఇబ్బంది కరంగా మారిన రోడ్డు పరిస్థితిని నిరశిస్తు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. నిరశన సందర్శనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయం అయ్యి వాహనదారులకు ప్రయాణం దుర్భరంగా మారిందని ఆరోపించారు. రాస్తాల్లో గుంతలు పడి ఏళ్ళు గడుస్తున్న ఒక్క గుంతైన పూడ్చలేని జగన్ సర్కారు మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని ఉత్తర కుమారుని బ్రగల్బాలు పలుకుతోందని చురకంటించారు. ఈ మధ్య కాలంలో రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల ఎంతో మంది ప్రాణాలు పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. అంతే కాకుండా ప్రమాదాలు జరిగి అటు ప్రయణీకులు , ఇటు వాహనదారులు ఆసుపత్రి పాలవుతున్న సంఘటనలు కోకొల్లుగా వుంటున్న సైకో జగన్ పట్టించుకోక పోవడం శోచనీయం అని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడనాడి ప్రజా అవసరాలకు అనుగుణంగా గుంతలు పడ్డ రోడ్లును బాగు చేయాలని కోరుతూ జన సైనికుల ను కలుపుకొని పట్టణంలో రోడ్లపై ఏర్పడిన గుంతల దగ్గర గుండుమల తిప్పేస్వామి నిరశన చేపట్టారు. ఈ నిరశన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ మునిసిపల్ ఛైర్మన్ తలమర్ల శరణ్య సుబ్బారాయుడు, కౌన్సిలర్ నరసింహ రాజా,ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, నియోజకవర్గ జనేసేన కన్వీనర్ రంగస్వామి జనసేన పట్టణ అధ్యక్షుడు శివాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జ్ లు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి సత్యసాయి ప్రత్యేక చర్యలు చేపట్టారు

**– కేంద్ర మంత్రి శోభాకరం ద్లాజే**

పుట్టపర్తి మేజర్ న్యూస్: మహిళల అభివృద్ధికి సత్యసాయిబాబా ప్రత్యేక చర్యలు చేపట్టారని కేంద్ర వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖ మంత్రి శోభ కరం ద్లాజే పేర్కొన్నారు. సత్య సాయి బాబా జయంతి వేడుకలలో భాగంగా ఆదివారం ప్రశాంతి నిలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ మహిళా దినోత్సవానికి వ్యవసాయ రైతుల సంక్షేమ శాఖమంత్రి శోభాకరంద్ల ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ సత్యసాయి మానవాళికి అందించిన సత్య,ధర్మ, శాంతి, ప్రేమ, అహింస మార్గాలలో బాబా భక్తులు పయనిస్తూ 120 దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఒరిస్సా, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వరదల వల్ల సర్వం కోల్పోయిన వారికి గృహ నిర్మాణాలు చేపట్టి, వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ విద్యాసంస్థల లోని విద్యార్థులకు మానవతా విలువలతో కూడిన విద్య అందిస్తూ, వారి అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందన్నారు. కార్పొరేట్ తరహాలో సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు జనరల్ ఆసుపత్రులలో పేదప్రజలకు ప్రతిరోజు 3000 మందికి వైద్య సేవలు అందివ్వడం జరుగుతుందన్నారు. బాబా శివైక్యం అనంతరం విశ్వవ్యాప్తంగా సత్యసాయి భక్తులు పుట్టపర్తికి వచ్చి సత్యసాయి ఆశీస్సులు పొందుతున్నారన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, మహిళలకు ప్రత్యేకంగా కళాశాలలను ఏర్పాటు చేసి వారికి విలువలతో కూడిన విద్యను అందివ్వడం జరిగిందన్నారు. భారతదేశానికి ఇతర దేశాలలో చాలాగౌరవం ఉందని దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సంస్కరణలే కారణమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని, పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టారని, తద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు వీలు అవుతుందన్నారు. సత్య సాయిబాబా మహిళా దినోత్సవాన్ని 1995 లోనే ప్రారంభించడం జరిగిందని, బాబా మహిళలకు అన్ని రంగాలతో పాటు ఆధ్యాత్మిక రంగం,సేవా రంగాలలో తరించే అవకాశం కల్పించారన్నారు. సత్యసాయి విద్యాసంస్థలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థుల సేవలు దేశానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శోభాకరం ద్లాజే సత్యసాయి సెంటర్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆదివారం గ్రంథాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమునకు గ్రంథాలయాధికారిణి శిరీష,మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయాధికారిణి మాట్లాడుతూ... మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మన దేశం కోసం చాలా సేవలు చేశారని ఆమె సేవలు మరువలేనివని ,అలాగే ఝాన్సీ లక్ష్మీబాయి మన దేశం స్వాతంత్ర్యమ్ కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ అప్ ద్వారా మహిళలు సురక్షితంగా ఉంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి శిరీష, విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

## గోవిందురాయుని పేటలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**శింగనమల మేజర్ న్యూస్ :**
అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శింగనమల పంచాయతీలోని గోవిందరాయుని పేట గ్రామం లో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. 2024 లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రాష్ట్ర ప్రజలకు మేనిపెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం,అని రాత పూర్వకంగా ప్రజలకు తెలియచేస్తూ ప్రతి ఇంటికి నారా చంద్రబాబు నాయుడు " బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ " కార్డు లని అందజేయడం వాటి పథకాలను వివరిస్తూ, తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోవింద రాయుని పేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శింగనమల నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి జుటూరు రాము, మైనారిటీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వహకార్యదర్శి మహ్మద్ గౌస్,రమణ, జి.ఆది నారాయణ,జి.శేఖర్, అఖిల్,బాబా,హర్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘన నివాళి

**చెన్నేకొత్తపల్లి:, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనిశాఖా గ్రంథాలయం నందు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈకార్యక్రమునకు ముఖ్య అతిథితులు ఎస్సై శ్రీధర్ ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగా రెడ్డి మరియు మహిళ హాస్టల్ వార్డెన్ శ్యామల హాజరైనారు.



గ్రంథాలయాధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎస్సైశ్రీధర్ ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగా రెడ్డి , శ్యామల. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మన దేశం కోసం చాలా సేవలు చేశారని చెప్పారు. ఎస్సైశ్రీధర్ మాట్లాడుతూ దిశ చట్టం గురించి విద్యార్థులకు చెప్పడము జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ అప్ ద్వారా మహిళలు సురక్షితంగా ఉంటున్నార. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, గ్రంథాలయ పాఠకులు పాల్గొనడం జరిగినది.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన – యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం జరిగిందని అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్, క్యాంప్ చైర్మన్ బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో యూరాలజిస్ట్, కార్డియాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు, ఎముకలు, కీళ్ల వైద్యుల శాస్త్ర చికిత్స నిప్పునులచే వైద్య చికిత్సలను అందించడం జరిగింది అన్నారు. ఈ శిబిరంను యువర్స్ ఫౌండేషన్, కావేరి హాస్పిటల్– బెంగళూరు వారి సహకారంతో నిర్వహించామన్నారు.. అదేవిధంగా మూత్ర పిండములో వాటికి సంబంధించిన వ్యాధులు, మూత్రపిండములో రాళ్లు, బిపి, గుండె జబ్బులు, ఎముకలు, కీళ్లు వ్యాధులు, మెడ నొప్పి, నడుము నొప్పి, సయాటికా, తదితర రోగములకు కూడా వైద్య చికిత్సలకు అందించామన్నారు. తెలిపారు. మొత్తం 140 మంది రోగులు విచ్చేయడం జరిగిందన్నారు అవసరమైన వారికి బెంగళూరు కావేరి హాస్పిటల్కు చికిత్స కోసం రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాధాకృష్ణ తోపాటు సభ్యులు జయరాం, డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్ భాషా, ఓవి. ప్రసాద్, నామాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఒకటో తేదీ జీతాలివ్వలేని ప్రభుత్వం అవసరమా ?

## – ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించలేని దివాలా తీసిన ప్రభుత్వం కొనసాగడం అవసరమా అని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న ప్రశ్నించారు. రాబోయే 2024



సాధారణ ఎన్నికలలో గుణపాఠం చెప్పడా నికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా శాఖా సమావేశం జిల్లా అధ్యక్షులు జి.సూర్యుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షణర్లను సమయానికి జీతాలు,పెన్షన్లు,ఇవ్వకుండా సమాజంలో వారికున్న గౌరవాన్ని తగ్గించే కుట్ర పన్నుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలను కలిసి పాత పెన్షన్ విధానం వారి మానిఫెస్టో లో పెట్టే విధంగా ఒత్తిడి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు జి సూర్యుడు జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ రమణారెడ్డి జిల్లా ఆర్థిక కార్యదర్శి ప్రసాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రంగనాథ్ రాష్ట్ర కౌన్సిలర్స్ శివయ్య చారి,సూర్యనారాయణ గౌడ్,రామాంజనేయులు, కృష్ణ మోహన్, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణప్ప, సురేష్, కిషోర్, శివశంకర్ ఆసిఫ్,కిరణ్,బాబ్జి నాయక్, రామాంజనేయులు, శ్రీనివాసులు నాయక్, వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, వెంకటరమణయ్య, గోవింద్ రెడ్డి,రామకృష్ణ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9లోపు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చు – తహశీల్దార్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రూరల్ ప్రాంతాలలో గల వారు ఓటు కార్డు లేని ఎడల నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు కొరకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తహశీల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుతం బి ఎల్ ఓపైన పర్యవేక్షణ కొనసాగుతోందని, నూతనంగా ఓటు హక్కు పొందుట వారు బి ఎల్ ఓల వద్ద గాని, తహశీల్దార్ ఆఫీస్ వద్ద గాని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్లో చేర్పులు మార్పులు, బదిలీలు నూతనంగా ఓటు హక్కు పొందులాంటివారు అర్బన్లో 4,000 మంది రూరల్ లో 800 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆన్లైన్ పై విచారణ నిమిత్తం మా బిఎల్వోలు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు సరైన ఆధారాలతో వారికి సహకరించాలని తెలిపారు.

ఇప్పటివరకు 80 శాతం పని చేయడం జరిగిందని తెలిపారు. ఓటు హక్కు పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. ఓటు హక్కుతోనే మంచి నాయకున్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. కావున పట్టణ, రూరల్ ప్రజలు ఓటర్ జాబితాలో గల వాటిపై సరిదిద్దులు చేసుకోవాలని తెలిపారు.

# శైవ క్షేత్రాల సందర్శనార్థం ఆర్టీసి రాయదుర్గం డిపో నుండి ప్రత్యేక సర్వీసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాల సందర్శనార్థం ఏపీఎస్ఆర్టీసీ రాయదుర్గం డిపో నుండి ప్రత్యేక సర్వీసులు నడపబడతాయని డిపో మేనేజర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నుండి ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు బళ్ళారి మీదుగా శ్రీశైలంకి మరియు నవంబర్ 26వ తేదీన అరుణాచలంకు ఉదయం 6గంటలకు సూపర్ లగ్జరీ సర్వీస్ ఏర్పాటు చేయడమైనది. భక్తులు ఎవరైనా అరుణాచలమునకు సూపర్ లగ్జరీ బస్సు సీటింగ్ 35 సీట్లకు గాను ఒక గ్రూపుగా వచ్చినట్లయితే వారికి వారు అడిగిన తేదీలలో బస్సు ఏర్పాటు చేయబడును. , శ్రీశైలమునకు కూడా ఎక్స్ప్రెస్ బస్సు ప్రయాణికులు 48 మంది గ్రూపుగా వచ్చినట్లయితే వారికి కూడా ఎక్స్ప్రెస్ బస్సు ఇస్తారని, కావున ఈ శుభ కార్తీకమాసం సందర్భంగా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా భక్తులకు మనవి. ఛార్జ్ వివరములు. శ్రీశైలం వెళ్ళుటకు ఛార్జ్ రూ.620లు తిరిగి వచ్చుటకు ఛార్జ్ రూ.620లు, అరుణాచలంకు రాను పోను ఛార్జ్ రూ.1950లు రాయదుర్గం డిపో మేనేజర్ తెలియజేశారు.

# మహిళా దినోత్సవం, దిశా చట్టంపై అవగాహన

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు ఆదివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినాన్ని



పురస్కరించుకొని మహిళా దినోత్సవం, దిశా చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వీర వనిత లు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్, మల్లికార్జున, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విజయ్ కుమార్, డిగ్రీ కాలేజ్, సోమశేఖర్ మరియు గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, పురప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాయితీ కండక్టర్ పోతిరెడ్డి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం టు నంద్యాల సర్వీస్ బస్సులో త్రివేణి అనే మహిళా ప్రయాణికురాలు 15 వేల రూపాయలు విలువ చేసే సెల్ఫోను 11 వేల రూపాయల నగదు బస్సులో ఆదివారం పోగొట్టుకుంది. గమనించిన కండక్టర్ పోతిరెడ్డి ఆ డబ్బును ఆ సెల్లును ప్రయాణికుల నుండి స్వాధీన పరుచుకొని కండక్టర్ పోతిరెడ్డి డిపోలో అప్పచెప్పారు. ప్రయాణికురాలు త్రివేణి కి సమాచారం ఇచ్చి, తదుపరి ఆ డబ్బును ఆ సెల్లును అందజేశారు. ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ పట్ల ఆర్టీసీ అధికారులు అభినందించారు.



# శ్రీ సత్య సాయి బాబా దివ్య పల్లకి ఉత్సవం

రొద్దం, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య పల్లకి ఉత్సవము ఘనంగా నిర్వహించారు. పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సమితి సభ్యులు, అన్ని భజన మండలి సభ్యులు, బాల వికాస్ బాలురు, బాలికలు భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మార్కేండేయ మృతదేహానికి నివాళులర్పించిన డిసిఎంఎస్ డైరెక్టర్

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈడిగ పుల్లప్ప సోదరుడు ఈడిగ మార్కండేయ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈడికి మార్కం దేయ మృతదేహానికి డిసియంయస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వెస్ట్ నరసాపురం సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు నివాలర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# కంటిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి

## – రిటైర్డ్ జిల్లా ఆంధత్వ నివారణ అధికారి డా. ఎస్. నరసింహులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : కంటిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి కంటి వైద్య నిపుణులు డాక్టర్. ఎస్. నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో చక్కెర వ్యాధిగ్రస్తులకు ఉచిత కంటి రెటీనా పరీక్షా శిబిరమును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ ఉచిత కంటి రెటీనా పరీక్షా శిబిరానికి 53 మంది కంటి రోగులు రావడం జరిగిందని, వారందరికీ ఉచిత రెటీనా వైద్య చికిత్సలతో పాటు మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ శిబిరంలో రక్త పరీక్ష రక్తపోటు పరీక్ష కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**రొళ్ల, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలో స్థానిక మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరా న్ని అమరాపురం పట్టణానికి చెందిన దివంగత డాక్టర్.నరసిం హప్ప జ్ఞాపకార్థంగా వారి కుమారుడు డాక్టర్ ఎన్.దినకరన్ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు శిబిరంలో గుండె కంటికి సంబంధించి చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 27మందికి కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆపరేషన్ కోసం కర్నూలు జిల్లా శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ కు రేపర్ చేశారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులకు సొంత ఖర్చులతో మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించడం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. వచ్చేనెల మూడవ తేదీన మడకశిరలోని నియోజకవర్గస్థాయిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప. వైకాపా మండల అధ్యక్షుడు నరసింహరెడ్డి.డాక్టర్ సందీప్ గుండె వైద్య నిపుణులు డాక్టర్.సురేష్ కంటి వైద్య నిపుణులు డాక్టర్.దినకరన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు వైద్య సిబ్బంది సరితలక్ష్మి, పార్వతమ్మ దేవరాజు, ప్రకాష్, విద్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ 106వ జయంతి

**కదిరి, మేజర్ న్యూస్ :**



మాజీ ప్రధాన మంత్రి ఉక్కు మహిళా స్వర్గీయ ఇందిరా గాంధీ 106 వ జయంతి ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ షానవాజ్ ఆధ్వర్యం లో వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సం దర్భంగా షానవాజ్ మాట్లాడు తూదేశానికి 16 సంవత్సరాలు పాటు ప్రధాన మంత్రిగా పనిచేసి, దేశంలోని బడుగు బలహీన వర్గాల కు ఎస్సీ ఎస్టీ వర్గాలకు అనేక సంస్క రణలు తీసుకువచ్చి దేశవ్యాప్తంగా భూమి లేని పేదలకు భూ పంపిణీ, ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించారని, గరీబ్ హటావో నినాదం తో పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపె ట్టారన్నారు. 14 ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేయ డంతో పాటు పేద ప్రజలందరికీ బ్యాంకు సేవలు దగ్గర చేశా రన్నారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు చేశారని ఆమె తుది రక్తపు బొట్టు సైతం ఈ దేశం కోసం త్యాగం చేసిన గొప్ప నేతని కొనియాడా రు. బడుగు, బలహీన వర్గాలకు భారత దేశ మహిళా తొలి ప్రధామంత్రి గా అనేక చట్టాలను తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి కె ఇందాదు ల్లా ఖాన్, డీసీసీ ఉపాధ్యక్షులు అమీర్ సాబ్, డీసీసీ కార్యదర్శిలు అక్రం, హైదర్ వలీ, వై. పవన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశ్రాఫ్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు బాబా, మహిళ అధ్యక్షురాలు నీలోఫార్, ఒబెదుల్లా, సనావుల్లా, నాగేంద్ర, చంద్ర పాల్గొన్నరు.

# 27 నుండి ఆడుదాం ఆంధ్రా..

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహి స్తున్న ఆడు దాం ఆంధ్ర టోర్నమెం ట్లో భాగంగా కబడ్డీ ,కోకో, క్రికెట్, వాలీబాల్, బ్యా ట్మెంటన్ పోటీలలో పాల్గొనుటకు ఉత్సాహ వంతులు ఆసక్తి కలవారు 15 సంవ త్సరాలు నిండి సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు మినహా ఈనెల27నుండి ప్లేయర్ల పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో శకుంతల ఒక ప్రకటనలో తెలి పారు. డిసెంబర్15 నుండి ఈపోటీలు ప్రారంభమవుతాయని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయి న్నారు.

# కొల్లాపురమ్మ ఆలయానికి తోపుదుర్తి విరాళం..



చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్ర ములోని కొల్లాపురమ్మ ఆ లయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 10 లక్షలు రూపాయ లు విరాళం ప్రకటించా రు. ఈ మొత్తాన్ని వైఎస్ఆ ర్సిపి రాప్తాడు నియోజక వర్గం సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుం బానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి మెట్టు గోవింద్ రెడ్డి, నరసింహా రెడ్డి, డీలర్ గోపాల్ రెడ్డి, విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా జెపి రాము ఎన్నిక

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:**



శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా జేపీగా రాము రాష్ట్ర మహాసభ ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా నూతన అధ్యక్షులు ఎంపిక కోసం ఆదివారం పుట్టపర్తి వాసవి భవన్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఎన్నికల అధికారులుగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కలవల రాంకు ా ర్ రాష్ట్ర మహాసభ ఆర్యవైశ్య పొలిటికల్ విభాగ అధ్యక్షుడు కోట సత్యనారాయణ మాజి జిల్లా అధ్యక్షుడు వంగదారి వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా నలుముల నుంచి ఆర్యవైశ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు, నూతన అధ్యక్షుడు ఎంపిక కోసం ఎవరైనా ఆశవాహులు ఉన్నట్టయితే ఎన్నికల అధికారులు కోరారు, జిల్లాలోని మండలాల నుంచి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కార్యదర్శులు హాజరయ్యారు. నూతన జిల్లాలో ఎలక్షన్లో అవసరం లేదని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తామని పెద్దలు నిర్ణయించారు. అన్ని మండలాల నాయకులు కలిసి ఏకగ్రీవంగా హిందూపురం చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ జేపికే రాముని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు ఆయన ఎంపికను ధ్రువీకరిస్తూ ఉత్తర్వులు అందించారు. జెపికే రాము మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని నూతన జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఆర్యవైశ్య సోదరులు నూతన అధ్యక్షునీ ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మనోజ్ కుమార్, కదిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వరప్రసాద్, బైసాని రాంప్రసాద్, మడకశిర మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,పోలేపల్లి ప్రశాంత్ కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి టీడీపీ , జనసేన
# ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి

### – టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి

**అమరాపురం మేజర్ న్యూస్ :** అటు టిడిపి ఇటు జనసేన ఉమ్మడి పార్టీల అధిష్టానాల ఆదేశంతో తొలి సారిగా ఉమ్మడి పార్టీల నియోజక వర్గ స్థాయి ఆత్మీయ సమావేశంను సోమవారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ సమావేశం పట్టణంలోని బాలాజీ నగర్ లో వుంటున్న టిడిపి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ప్రధానంగా 2024 లో జరుగ బోవు శాసన సభ పోరులో ఉమ్మడి పార్టీల ప్రతిపాదిత అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేసే దిశలో ఉమ్మడి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయ నున్నారు. దీనికి తోడు పాలక నేతలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు తీసుకు వెళ్ళి ప్రజాభిమానం చూరగొనాలని వివరించనున్నామన్నారు. కావున ఈ కీలక ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గంలోని పట్టణ , గ్రామీణ మండలాల నుండి ఉమ్మడి పార్టీ శ్రేణులు అధిఖ సంఖ్యలో తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఆయన పిలుపిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని బళ్లారి రోడ్డు లో ద్వి చక్ర వాహనం ఎదురుగా ఉన్న ఆటోను ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం లో నగరం లోని అశోక్ నగర్ కు చెందిన శివయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. ఈ సంఘటన కు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కదిరిలో క్రికెట్ ఫివర్

కదిరి, మేజర్‌న్యూస్ :

వరల్డ్ కప్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరుగుతుండగా కదిరి పట్టణంలో క్రికెట్ ఫివర్ నెలకొంది. పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్‌లో వైసీపీ నాయకుడు మగ్బుల్ బాషా ఆధ్వర్యంలో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి, యువతకు క్రికెట్ లైవ్ మ్యాచ్ వీక్షించేలా అవకాశం కల్పించారు. అలాగే పట్టణంలోని కస్తూరి బా వీధిలో బుల్లెట్ ఆచారి పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి, షామియాలను, కుర్చీలు ఏర్పాటు చేశారు. పట్టణ వాసులు, యువత, చిన్నా, పెద్ద అంతా ఏకమై మ్యాచ్ ను వీక్షించారు. ఫోర్, సిక్సర్లు కొట్టిన సమయంలో ఈలలు వేస్తూ హర్షధ్వానాలు, చప్పట్లుతో అలరించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి మ్యాచ్ ప్రారంభంగా ఇళ్ల నుండి బయటకు రాకుండా పట్టణ వాసులు మ్యాచ్‌ను వీక్షించారు. అలాగే పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ నందు ప్రతి ఒక్కరూ తమ సెల్‌ఫోన్లలలో మ్యాచ్‌ను వీక్షించడం కనిపించింది.





# బుద్ధి మాంద్యం పిల్లల పోషణకు విరాళం..

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని మొటుకుపల్లి లో చదువు తున్న అంధ, బుద్ధి మాం ద్యం పిల్లల పోషణ నిమిత్త మై రూ.10వేలు రామయ్య జ్ఞాపకార్థం రత్నమ్మ లను వితరణ చేశారు. తన కుమార్తె టీచర్ క్రిష్ణవేణి, అల్లుడు హరిమోహన్, అసి స్టెంట్ మేనేజరు, ఏపిఎస్ ఆర్టీసీ ల ద్వార పదివేల రుపా యలను ఆర్డీటి సంస్థ, మొటుకుప ల్లి సెక్టర్ టీం లీడర్ కేశవ మూర్తి కి నగదును అందజేసివున్నారు. రత్నమ్మ గతములో కూడ ఇండియాఫర్ ఇండియా కు ఇదే మాదిరిగా వితరణ చేసారు.దుర్గం రత్న మ్మ వితరణకు ఆర్డీటి సంస్థ రీజినల్ డైరెక్టరు శాంతమ్మ అభినం దనలు తెలియ జేసారు.

# గుంతలు పడ్డ రోడ్ల మీద తిరుగు కేతిరెడ్డి..

- నీకూ గాయాలైతే.. ప్రజల కష్టాలు తెలుస్తాయేమో..
- అన్నీ బాగున్న చోట గుడ్ మార్నింగ్ కాదు.. రోడ్ల వైపు చూడు
- ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- అధ్వాన్న రోడ్లపై టీడీపీ, జనసేన సంయుక్త నిరసనలు

**ధర్మవరం, మేజర్ న్యూస్ :** కేతిరెడ్డి అన్నీ బాగున్న చోట గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేయటం కాదని.. గుంతలు పడ్డ రోడ్ల మీద నువ్వు కూడా తిరిగి నాలుగు గాయలైతేనన్న ప్రజల కష్టాలు తెలుస్తాయోమనని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అధ్వాన్న రోడ్ల మీద ఆదివారం టీడీపీ, జనసేన సంయుక్త నిరసనలు చేపట్టారు. ధర్మవరం పట్టణం నుంచి యర్రగుంట సర్కిల్ వైపు వెళ్ళు ప్రధాన రహదారిని అరిగెల పోతన్న రైస్ మిల్స్ వద్ద పరిశీలించారు. పరిటాల శ్రీరామ్ జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి నిరసన చేపట్టారు. టీడీపీ, జనసేన నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గంలో వెళ్తున్న వాహనదారులు, స్థానికులతో శ్రీరామ్ మాట్లాడారు. రోడ్ల దుస్థితిపై వారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మార్గంలో వెళ్లాలంటే నరకం కనిపిస్తోందని వారు వాపోయారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ హెలికాప్టర్లో వెళ్లడం మానేసి.. రోడ్ల మీదకు వస్తే వాస్తవ పరిస్థితి తెలుస్తుందన్నారు. ధర్మవరంలో ఉన్న అధ్వాన్న రోడ్లపై కేతిరెడ్డి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అరాచకాలు తప్ప ఇక్కడ వైసీపీ నాయకులు చేసిందేమి లేదని విమర్శించారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అభివృద్ధికి చిహ్నాలు అంటే ముందుగా చూసేది రోడ్డేనన్నారు. శిల్క్ సిటీగా పేరున్న ధర్మవరంకు ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వస్తుంటారని..ఇలాంటి చోట ఇంత అధ్వాన్నమైన రోడ్లు ఉన్నాయన్నారు. దీని వలన ఎంతో పేరున్న ధర్మవరంకే అవమానకరం అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే.. ధర్మవరంలోని రోడ్ల మీద వరినాట్లు వేయవచ్చని.. చేపలు కూడా పట్టవచ్చన్నారు. ఎమ్మెల్యేకు బోటు మీద వెళ్లటం అంటే సరదా కాబట్టి..ఈ వర్షాకాలం వస్తే.. రోడ్ల మీద బోటు



వేసుకుని తిరుగుతారేమోనని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎమ్మెల్యే తన విలాసాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద పెట్టడం లేదన్నరు. అన్నీ బాగున్న చోట గుడ్ మార్నింగ్ చేయడం కాదని.. గుంతలు పడ్డ రోడ్ల మీద తిరుగుతూ ప్రజలు గాయాలపాలవుతున్నారని.. అలాంటి చోట నీ కార్యక్రమాలు పెట్టుకోవాలన్నారు. ఈ మార్గంలో ప్రతి రోజు సుమారు వందల్లో ఇసుక టిప్పర్లు తిరగడం వలనే రోడ్లు ఇలా తయారయ్యాయన్నారు. ఇలాంటి రోడ్ల మీద మీకు శ్రద్ధ లేదు కానీ.. ఇసుక దోపిడీలు చేసుకుంటూ మళ్లీ మీలో మీకే విబేధాలు వచ్చి వాహనాలు కాల్చుకునే వరకు వెళ్తున్నారని శ్రీరామ్ ఫైర్ అయ్యారు. అధ్వాన్నమైన రోడ్ల మీద ధ్వి చక్ర, త్రి చక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులు కూడా ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. మల్లేపల్లి ప్రాంతంలో చిత్రావతి ఏరు వచ్చి రోడ్డు దెబ్బ తింటే ఇప్పటి వరకు దాని మరమ్మతులు పట్టించుకోలేదన్నారు. సీఎం జగన్ కూడా రోడ్ల గురించి భయపడే హెలికాప్టర్లలో తిరుగుతున్నారని విమర్శలు చేశారు. రానున్న రోజుల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వంలో తొలి ప్రధాన్యతగా రోడ్లు ఉంటాయన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ ఛైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, మహేష్ చౌదరి, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్,. కత్తుల బాబ్జి, కొత్తపేట అది, గరుగు వెంగప్ప, నాగూర్ హుస్సేన్, బేబీ, బాలకృష్ణ, తదితరులుపాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# రాష్ట్రానికి జగన్ అవసరమా?

- సంక్షేమం పేరుతో నిలువు దోపిడీ..
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్‌న్యూస్ :**
సంక్షేమం, అభివృద్దిని విస్మరించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరమా? అని తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తెదేపా, జనసేన పార్టీల అధిష్టానం పిలుపుమేరకు ఆదివారం పట్టణంలోని కొనేరు సర్కిల్ నందు గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమాన్ని తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మీడియాతో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్దిని విస్మరించిన వైకాపా సర్కారు అభివృద్దిలో భాగమైన రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. సామాన్య ప్రజానీకం గుంతల రోడ్లపై చర్చించుకొంటున్నారన్నారు. గాండ్లపెంట, ఎన్‌పీకుంట మండలాల ప్రజలు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిష్కరించాల్సిన అధికార పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రఖ్యాతి గాంచిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడానికి భక్తుల ఈ మార్గం నుండే ఎక్కువగా వస్తున్నారని, రోడ్ల దుస్థితిని చూసి ఊరి బయటే తిట్ల పురాణం ప్రారంభిస్తారన్నారు. టెండర్‌కు ముందే బైపాస్ రోడ్డును పూర్తి చేస్తానని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు తెలిపితే కానీ బైపాస్‌రోడ్డు పనులు ప్రారంభించారని, ఇప్పటికే కూడా పూర్తి కాలేదన్నారు. అన్ని వర్గాలను నిండా ముంచిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎందుకు అవసరమో అధికార పార్టీనాయకులు తెలపాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్‌రెడ్డి భూమిపై తిరగడమే మరచి గాల్లో ప్రయాణిస్తున్నారని, ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. అభివృద్ధి విస్మరించిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా? అని ప్రజలుచర్చింకొంటున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కొనేరులో శవాలను తేలడం చూడలేదని, స్థానిక ప్రజా ప్రతినిధి ఏ మూర్తాన కాలుమోపారో కానీ వరదలు వచ్చి శవాలను చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అభివృద్ధి పేరుతో కొనేరును నాశనంచేశారన్నారు. అడ్డగోలుగాబిల్లులు చేసినా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మార్చిలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయని, కోనేరులో సాన్నమాచరించే అవకాశం లేకుండా పోయిందన్నారు. మారుమూల గ్రామాలకు గుంతల రోడ్లు తప్పా అభివృద్ధికనబడడం లేదని, గంపెడు మట్టిన వేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దుమ్మెత్తి పోస్తున్నా వైకాపా సర్కారులో చలనం లేదన్నారు. ఎన్నికల ముందు కదిరి అభివృద్ధి చర్చా వేదిలకలో పాల్గొన్న సభ్యులు అభివృద్దిని విస్మరించినా స్థానిక ప్రజా ప్రతినిధిని ప్రశ్నించాలన్నారు. అభివృద్ధి విషయంలో విఫలమైన వైకాపా సర్కార్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గంపెడు హామీలిచ్చి అధికారంలోకి వచ్చినా వైకాపా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి విస్మరించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమం పేరుతో నిట్ట నిలువు దోపిడీ చేస్తున్నారే తప్పా సంక్షేమం అమలు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే రోజులో మరింత స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వైకాపా సర్కార్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో గట్టిగా బుద్ది చెబుతారన్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు వైకాపా సర్కార్‌పై దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో తెదేపా , జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భైవరప్రసాద్, నాయకులు పర్వీన్‌భాను, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ అల్పాముస్తఫా, కాటం మనోజ్, లక్ష్మణ్, చలపతి, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలి..

- అవగాహనతోనే ప్రమాదాల నివారణ
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, అవగాహనతోనే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న కెఎస్ఆర్ కళాశాల వద్ద ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత, రోడ్డు సేఫ్టీపై నిర్వహిం చిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు. అనంతరం జిల్లా కలెక్టర్ బైక్ ర్యాలీని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ పై అవగాహనతో ఉండాలని, రోడ్ సేఫ్టీ లో పాటించాల్సిన నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయమై ప్రతి ఒక్కరూ సీరియస్ గా ఆలోచించాలన్నారు. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మందు కొట్టి డ్రైవ్ చేయడం, అధిక వేగంతో వెళ్లడం, చిన్నపిల్లలకు టూవీలర్ ఇవ్వడం లాంటివి చేయరాదన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని, కార్లు, ఇతర వాహనాల్లో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. రహదారి భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాల నివారించవచ్చన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ డిప్యూటీ మేనేజర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. జీవితం కంటే ఏది ముఖ్యం కాదని తెలుసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్రంధి వెంకటేష్, డిటిసి వీర్రాజు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ టి.పద్మ, సెక్రెటరీ లక్ష్మి, మెంబర్లు శ్యామల, శ్రీవల్లి, కృష్ణమ్మ, శాంతి, శారద, జయంతి, రోటరీ పాఠశాల, మెడికల్ కాలేజ్ టీచర్లు, విద్యార్థులు, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## వ్యక్తికి గాయాలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరం లోని కళ్యాణదుర్గం రోడ్డులో ద్విచక్ర వాహనం ను ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో నగరానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మూర్ఛ వ్యాధి శిబిరం ఏర్పాటు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జనవిజ్ఞానవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెవివి ఆఫీసులో ఆదివారం ప్రముఖ న్యూరాలజి స్పెసిలిస్ట్ శివన్నారాయన(విజయవాడ) సారథ్యంలో మూర్ఛ వ్యాధి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ రామకృష్ణ తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈరోజు ఏర్పాటు చేసిన శిబిరానికి అనంతపురం నగరం నుండే కాక ఇతర ప్రాంతాల నుండి మొత్తం 130 మంది దాకా మూర్ఛ వ్యాధి రోగులు హాజరఅయినట్లు ఆయన తెలిపారు. ఫ్రీగా వైద్యంచేసి అతితక్కువ ధరకు మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి రెండో నెలలో మూడవ ఆదివారం ఈ శిబిరాన్ని జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని రోగులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. హరికిషోర్ మరియు జెవివి నగర నాయకులు రామిరెడ్డి, వీరరాజు,ప్రసాద్ రెడ్డి, నూర్ మహమ్మద్, మన్సూర్, శివ చరణ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సేవాస్ఫూర్తితో వాలంటీర్లుగా

## హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీమ్ సేవలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో కురుబల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గుడికట్ల సంబరాల్లో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీమ్ వాలంటీర్లు గా సేవలు అందించారు. రాష్ట్రం నలుమూల నుంచి వచ్చిన కురబ కులస్తులు, భక్తాదులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తూ సేవా స్ఫూర్తితో సేవలు అందించారు. హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వైస్ ప్రెసిడెంట్ చౌడికి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ సభలు, సమావేశాలు జరిగిన తమకు తెలిపిస్తే సేవాస్ఫూర్తితో వాలంటీర్ల సర్వీసును అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ప్రియ,డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్

### – హతులు ఇద్దరూ భార్య భర్తలే – పట్టణ సీఐ నారాయణరెడ్డి

**కదిరి, మేజర్న్యూస్ :**
పట్టణంలోని నిజాంవలీ కాలనీ పుట్టమాను వీధికి చెందిన దేరంగుల శ్రీకాంత్ అనే వ్యక్తి ఈ నెల 14న దారుణ హత్యకు గురయ్యారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేపట్టామని, హత్య కేసులో నిందితులను పట్టణ శివారులోని కౌలేపల్లి వద్ద అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నారాయణరెడ్డి వివరాలు వెల్లడించారు. నిజాంవలీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ రామాంజినేయులు, అతని భార్య హనుమక్కలు హత్య చేసినట్లు తెలిపారు. మృతుడు శారీరక కామవాంఛ తీర్చాలని వేధించాడని, ఉద్దేశ్య పూర్వకంగానే, ఈ నెట 14న టపాసులు కాల్చే నిమిత్తం వచ్చి శ్రీకాంత్ను ముందుగా పథకం మేరకు శ్రీకాంత్ ఇంటిలోకి భార్య భర్తలు వెళ్లి రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. నిందితుల కోసం రెండు బృందాలు ఏర్పాటు చేసి, నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు హత్యకు ఉపయోగించిన రోకలి బండను స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరగచగా, రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో పోలీసులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పట్టణ సీఐ నారాయణరెడ్డి

# కన్నులపండుగగా గుడికట్ల సంబరాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో నిర్వహించిన గుడికట్ల సంబరాలు కన్నులపండుగగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, పక్క జిల్లాల నుంచి గ్రామీణ ప్రాంత కురుబలు 250 గుడికట్ల దేవుళ్లను ట్రాక్టర్లపై తీసుకువచ్చారు. తొలుత కళ్యాణదుర్గం రోడ్డులోని ఇంటెల్ కళాశాల నుండి గుడికట్ల దేవుళ్లను ఊరేగింపు కళ్యాణదుర్గం బైపాస్, నడిమివంక, టవర్క్లాక్ జూనియర్ కళాశాల మైదానం చేరుకున్నాయి. అక్కడ మైదానంలో గుడికట్ల దేవుళ్లపై హ్యాలీక్టాపర్ ద్వారా పూలవర్షం కురిపించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదిక ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. కురుబల సాంస్కృతిక కార్యక్రమాలు, డోలు వాయిద్యాలు, గోరవయ్యల ప్రదర్శన నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన కురుబలు గుడికట్ల దేవుళ్లను దర్శించుకుని టెంకాయలు సమర్పించారు. సంబరాలకు హాజరైన వారందరికి కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజకీయ వాతావరణాన్ని తలపించిన సభావేదిక

జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన గుడికట్ల సంబరాలపై వేదిక ఒక్కసారిగా మంత్రి ఉషశ్రీచరణ్, ఎంపీ గోరంట్ల మాదవ్, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథితో పాటు కురుబ సంఘం

### – ఉమ్మడి జిల్లా నలమూలల నుంచి తరలివచ్చిన కురుబలు

నాయకులు ఒక్కసారిగా వేదికపై రావడంతో అక్కడికి వచ్చిన అభిమానులు, అనుచరులు కేకలు వేశారు. దీంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణాన్ని తలపించింది. వేదిక పై నాయకులు ముందుకు వచ్చి ప్రజలకు అభివాదాలు తెలిపేందుకు ఒకరినొకరు తొసుకున్నారు. కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బీకె పార్థసారధి, గోరంట్ల మాధవ్కు వాగ్వావాదం జరిగింది. తరువాత కొద్దిసేపు సబావేదిక నుంచి అందరికి కిందకు పంపి తర్వాత యదావిధిగా సంబరాలు కొనసాగించారు.



సభా వేదికపై అభివాదం తెలుపుతున్న కురుబ ప్రజాప్రతినిధులు

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం



రొద్దం, మేజర్ న్యూస్ : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో అధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యం లో ఆదివారం మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా సాధికారత పై చర్చించి, దిశా చట్టం పై అవగాహన కల్పించారు. స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న వీరవనితలు ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు లను మననం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ముగ్గుల పోటీలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా ఆరవ రోజుజిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి పి. రమ ఆధ్వర్యంలో ఆదివారం ఆరవ రోజున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ వారోత్సవాలను పర్యవేక్షించడానికి డిప్యూటీ డైరెక్టర్. శ్రీనివాస రెడ్డి హాజరుకాగా న్యాయ నిర్ణేతగా ఏ డి సి సి చైర్మన్ గా ఎం లిఖిత వ్యవహరించారు.
ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు ఎల్ ఎం మోహన్ రెడ్డి , కార్యదర్శి పి. రమ , ఉప గ్రంథాలయ అధికారి వి. సుబ్బ రత్నమ్మ పాల్గొన్నారు. ఉక్కు మహిళా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి "దిశా చట్టం మహిళా సాధికారత పై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ చైర్మన్ గిరిజమ్మ , అడ్వకేట్ నర్మదా అడ్వకేట్ , చిట్టెమ్మ డిగ్రీ కాలేజీ లెక్చరర్, డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు , ఉప గ్రంథాలయ అధికారి వి. సుబ్బ రత్నమ్మ పాల్గొన్నారు. మక్బుల్ డాన్స్ ఆకాడమీ, శ్రీ విజయలక్ష్మి డాన్స్ అకాడమీ, శ్రీ వినాయక, ప్రశాంతి విద్యా నీకేతన్ వారిచే సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

### ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ద్వారా

## వికలాంగుడికి ఆర్థిక సహాయం..

### – మానవత్వానికి మారుపేరు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధి లోని గన్నెవారిపల్లె కాలనీ బుడగ జంగాల కాలనీలో ఉండే రాజు అనే యువ కుడు బైక్ యాక్సిడెంట్ లో ఒక కాలు పూర్తిగా కోల్పోవడం జరిగింది. తల్లి తండ్రి లేని అనాధ తన పెద్దమ్మ అయినా సుంకమ్మ వద్ద ఉంటూ గ్యాస్ పొయ్యిలు మిక్సీలు రిపేర్ చేసుకుంటూ ఒక చిన్న గుడిసెలో జీవనం సాగిస్తున్నాడు. అతని దగ్గర వైద్య ఖర్చులకు కూడా ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో ఆదివారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ద్వారా ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఇంకా ఎవరైనా అతనికి సాయం చేయదలచిన వారు 10 రూ. రూపాయల నుండి 100 రూ. రూపాయలు లేదంటే మీకు తోచినంత అతని ఫోన్ పే నెంబర్ కి వేయవలసిందిగా అతన్ని ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మావలి,బీసీ జేసీబీ రాజా, రామలింగం, పెద్దిరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ పోటిల్లో

## విద్యార్థులు రాణించాలి - డిఈవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉత్కరిలో జరగబోయే జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొనున్న జిల్లా విద్యార్థులను డిఈవో వి.నాగరాజు ఆదివారం అభినందించారు. జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటిలల్లో విద్యార్థులు పి పుష్పలత, ఎం చేతన, ఎన్ నాగ వర్షిత, బి సాయి గీత, ఎస్ ఎన్ ప్రణవ్ కుమార్, కే చిన్మయి, బివి శివకుమార్, పి నవనీత్ ఎంపికయ్యారు. కాకినాడలో స్టేట్ లెవెల్ అండర్17 కోకో పోటిల్లో సంధ్య జాతీయస్థాయికి ఎంపికయ్యారు. జాతీయ పోటిల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి ప్రతిభ కనబరచాలని సూచిం చారు. పోటిల్లో పాల్గొన్న మిగిలిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ ఎల్ నాగరాజు, సెక్రటరీ సుగుణమ్మ , అంజన్న, సిబ్బంది వేణుగోపాల్, కోటప్ప,చల్లా ఓబులేష్, నారాయణ పాల్గొన్నారు.

## నమ్ముకున్న వారికోసం ఎక్కడికైనా వస్తాం - వై నైరుతి రెడ్డి

అనంతపురం, మేజర్ న్యూస్ :



గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి పెద్ద కూతురు వై నైరుతిరెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ ఎన్నికల సమయంలోనే కాదు ఎవరికైనా కష్టం వచ్చినా ఏ కార్యక్రమానికి పిలిచిన అందరి కోసం, ఎక్కడికైనా వస్తామని గతంలో చెప్పేవారు. అందులో భాగంగానే పామిడి పట్టణంలో ఒక మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని ఇక్కడ కూడా మన కార్యకర్తలు మన కోసం పనిచేసిన వారు ఉన్నారని గుర్తు చేసుకొని బొడ్రాయి వీధిలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, రమేష్ గుప్తా, ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో సమస్యలు అడిగి తెలుసుకుని ఎవరైనా ఇక్కడ మాకు పార్టీలో న్యాయం జరగలేదని ఉన్నవారు ఎవరైనా ఉంటే వారికి న్యాయం చేస్తాం అని నైరుతి రెడ్డి స్వయానా కార్యకర్తలతో మాట్లాడడం అక్కడ ఉన్న వారికి చాలా సంతోషం కలిగించిందన్నారు. అనంతరం రమేష్ గుప్తా మాట్లాడుతూ గతంలో చాలామంది ప్రజాప్రతినిధులు మేము చూసాము కానీ ఎల్లారెడ్డి కుటుంబం మాత్రం నమ్ముకున్న వారి కోసం ఎక్కడికైనా వెళ్లి విషయాలు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ బూత్ కన్వీనర్ రామిరెడ్డి, వెంకట్ గుప్తా, మహేశ్వర్ రెడ్డి, నగేష్ యాదవ్, సురేంద్ర, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కంప చెట్లను తొలగించిన సర్పంచ్

గోరంట్ల, మేజర్ న్యూస్ : రోడ్డుకు ఇరువైపులా



వున్న కంపచెట్లను మలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి ఆదివారం తొలగించడం జరిగింది. మండల పరిధిలోని మలసముద్రం గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామం నుండి కోరేవాండ్లపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయని, దీని వల్ల ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా ఉందని సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి కు తెలపడం జరిగింది. దీంతో వారు జేసిబిల సాయంతో కోరేవాండ్లపల్లి నుండి మలసముద్రం వరకు ఉన్న నాలుగు కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లను తొలగించడంతో పాటు రోడ్డులో ఏర్పడిన గుంతలకు మట్టిని వేసి చదును చేశారు. దీంతో గ్రామస్తులు హర్శం వ్యక్తం చేస్తు సర్పంచ్‌ను అభినందించారు.

## ఘనంగా నందీశ్వరుని విగ్రహ ప్రతిష్ట

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**



పురాతనమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ముందు ఆదివారం నందీశ్వరుని విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ ప్రతిష్టఅంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఓం నమశ్శివాయ నామస్మరణతో అర్చకుల మధ్య ప్రత్యేక పూజలతో ఘనంగా జరిగింది. నందీశ్వరునికి అర్చకులు అభిషేకాలు, అర్చనలునిర్వహించారు. 7 అడుగుల ఎత్తు, 11 అడుగుల పొడవుతో కూడిన అందాల, నందీశ్వరుడు భక్తుల ను ఆకట్టుకున్నాడు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అతిధిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి రమాదేవి, తనయులు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు, పోలిశెట్టి ఆంజనేయులు, వేలూరి మురళి ప్రసాద్ రెడ్డి, ఈవో సుబ్రహ్మణ్యం, శివ భక్తులు, భక్తులు పాల్గొన్నారు.